# పాఠం 19 రాజకీయ ధోరణుల ఆవిర్భావం: 1977-2000

## కీలక భావనలు

- **జాతీయ అత్యవసర పరిస్థితి కాలం:** 1975-1977
- **జనతా ప్రభుత్వం:** ఇది భారత దేశంలో మొట్టమొదట కాంగ్రేసేతర ప్రభుత్వం.
  ఇది 1977 లో ఏర్పడింది.
  ఇది మొరార్జీ దేశాయి నాయకత్వంలో ఏర్పడింది.
- **మొరార్జీ దేశాయి:** ఈయన భారత దేశంలో మొట్టమొదట కాంగ్రేసేతర ప్రధాన మంత్రి.
- **నీలం సంజీవరెడ్డి:** ఆరవ లోకసభ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
  భారత ఆరవ రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- **రాష్ట్రపతి పాలన:** భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 356 దీనిని గురించి తెలుపుతుంది.
  దీని ప్రకారం భారత రాష్ట్రపతి శాంతి భద్రతల దృష్ట్యా ఏదైనా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించవచ్చు. దీనినే రాష్ట్ర అత్యవసర పరిస్థితిగా పిలుస్తారు. దీనిని అనేక రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి.
- **ఆంధ్రప్రదేశ్ లో ప్రాంతీయ ఉద్యమం:** ఎన్.టి.రామారావు గారి నాయకత్వంలో తెలుగు ప్రజల ఆత్మగౌరవం పేరట ఒక ప్రాంతీయ ఉద్యమాన్ని చేపట్టారు.
- **అసోం ఉద్యమం:** అస్సాం భాష కాకుండా ఇతర భాషల వారిపై (బెంగాళీలు) అస్సామీయులు ఈ ఉద్యమాన్ని చేపట్టారు.
- **పంజాబ్ ఆందోళన:** ప్రత్యేక సిక్కు దేశం (కలిస్థాన్) కొరకు పంజాబ్ లో ఈ ఉద్యమం జరిగింది.
- **రాజీవ్ గాంధీ కాలంలో కొత్త చర్యలు:** టెలికం విప్లవం.
  శ్రీలంకతో ఒప్పందం.
  పంజాబ్, అసోం, మిజోరాం లతో శాంతి ఒప్పందం.
- **సంకీర్ణ ప్రభుత్వం:** ఒకటి కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు కలిసి ఒక కూటమిగా ఏర్పడి, ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని సంకీర్ణ ప్రభుత్వం అందురు.

- **విధాన పక్షపాతం:** సంకీర్ణ రాజకీయ యుగంలో ఈ భావన వెలుగులోకి వచ్చింది. సంకీర్ణ ప్రభుత్వంలోని మిత్రపక్షాలను సంతృప్తి పరచటానికి అప్పుడప్పుడు ప్రభుత్వ విధానాలకు మార్పులు చేయటాన్ని విధాన పక్షపాతం అందురు.
- **ఆపరేషన్ విజయ్:** భారత వ్యతిరేక ఉగ్రవాదులను తరిమికొట్టే మిలటరీ చర్య.
- **ఆపరేషన్ బ్లూస్టార్:** 1984 లో అమృత్ సర్ స్వర్ణ దేవాలయంలో తీవ్రవాదులను అణచివేయటానికి చేపట్టిన సైనిక చర్యను ఆపరేషన్ బ్లూస్టార్ అందురు. ఇది ఇంధిరా గాంధీ కాలంలో చేపట్టారు.
- **ఆపరేషన్ బర్గా:** కౌలుదారుల హక్కులను కాపాడటానికి పశ్చిమ బెంగాల్ లో వామపక్ష ప్రభుత్వం ఈ విధానాన్ని చేపట్టింది.

- **73 వ రాజ్యాంగ సవరణ:** గ్రామ స్థాయిలో స్థానిక స్వపరిపాలనను ఏర్పరిచింది.
- **74 వ రాజ్యాంగ సవరణ:** పట్టణ, నగరాలలో స్థానిక స్వపరిపాలనను ఏర్పరిచింది.
- **సరళీకృత ఆర్థిక విధానం:** విదేశీ వాణిజ్యంపై పరిమితులను తొలిగించే ఆర్థిక విధానాన్ని సరళీకృత ఆర్థిక విధానం అందురు. దీనిని మన దేశంలో పి.వి.నరసింగరావు గారు కాలంలో 1991-92 లో ప్రారంభించారు.
- **మతతత్వ వాదం:** మతం ఆధారంగా విద్వేషాలను రెచ్చగొట్టే భావన.
- **అధిక సంఖ్యాక వర్గం:** జన సంఖ్య పరంగా ఎక్కువ సంఖ్య గల వర్గం. ఇది రాష్ట్రం, ప్రాంతం, దేశం బట్టి మారుతుంది.
- **అల్ప సంఖ్యాక వర్గం:** జన సంఖ్య పరంగా తక్కువ సంఖ్య గల వర్గం. ఇది రాష్ట్రం, ప్రాంతం, దేశం బట్టి మారుతుంది.
- **మండల్ కమీషన్:** ఇది ఇతర వెనుకబడిన తరగతుల (OBC) రిజర్వేషన్ లపై వేసిన కమీషన్. ఈ కమీషన్ OBC లకు 27% రిజర్వేషన్స్ ఇవ్వాలని సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులను వి.పి. సింగ్ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1.స్వాతంత్ర్యానంతర రెండో దశలో పార్టీ వ్యవస్థలో ప్రధాన మార్పులను గుర్తించండి.**

స్వాతంత్ర్యానంతర రెండో దశలో పార్టీ వ్యవస్థ:

i. 1975 -85 మధ్య కాలం భారతదేశ ప్రజాస్వామ్యానికి పరీక్షా కాలం వంటిది.

ii. ఈ కాలంలోనే కేంద్రంతో పాటు రాష్ట్రాలల్లోనూ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయాలు రూపొందాయి.

i. అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయి.

ii. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ఆధిపత్యం తగ్గింది.

iii. రాజకీయ పార్టీలు కూటములుగా ఏర్పడ్డటం ప్రారంభమైనది.

**2. ప్రాంతీయ ఆకాంక్షలు పార్టీల ఏర్పాటుకు ఎలా దారితీశాయి. రెండు దశలలోని పోలికలు తేడాలను వివరించండి.**

భారతదేశంలోని విభిన్న ప్రాంతాలలో మరింత స్వయం ప్రతిపత్తి కోసం ఉద్యమాలు జరిగాయి. ఇవి ఆయా ప్రాంతాల ఆకాంక్షలను ప్రతిబింబించాయి.

i. మొదటి దశలో తమిళనాడులో డి.ఎం.కె పార్టీ ఏర్పడి హిందీ భాష ను జాతీయ భాషగా ప్రకటించటాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యామాన్ని చేపట్టింది.

ii. రెండువ దశలో తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే లక్ష్యంతో 1982లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భవించి 1983 ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చింది.

iii. ఇక్కడ బ్రిటీష్ పాలన కాలంనుంచి రాష్ట్ర పరిపాలనలోని కింద, మధ్యస్థాయి ఉద్యోగాలలో బెంగాలీలు ఉండేవారు. స్వాతంత్రం తర్వాత పెద్ద సంఖ్యలో బెంగాలీలు అసోంలో స్థిరపడ్డారు.దీంతో స్థానిక ప్రజలు తమ ప్రయోజనాలు కాపాడుకోవడానికి పోరాటం మొదలుపెట్టారు.

iv.దేశాభివృద్ధిలో పంజాబ్ రాష్ట్ర పాత్రను విస్మరిస్తున్నారన్నది వీరి ఆరోపణ.రాష్ట్రం ఏర్పడినప్పుడు వారికి అన్యాయం జరిగిందని, రాజధాని ప్రాంతం చండీగఢ్ తమకే చెందాలని కోరారు. భాక్రా నంగల్ ప్రాజెక్టు నుంచి ఎక్కువ నీళ్లు కావాలని కోరారు. సైన్యంలోకి ఎక్కువ మంది సిక్కులను తీసుకోవాలని కోరారు.

**3. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే రాజకీయ పార్టీలు సమాజంలోని భిన్న వర్గాల ప్రజలను ఆకర్షించాలి. స్వాతంత్ర్యానంతర రెండో దశలో ఈ పనిని వివిధ రాజకీయ పార్టీలు ఎలా చేశాయి?**



www.digitalsocialteacher.in

i. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే రాజకీయ పార్టీలు సమాజంలోని భిన్న వర్గాల ప్రజలను ఆకర్షించాలి.స్వాతంత్ర్యానంతర రెండో దశలో ఈ పనిని అన్ని రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయి.

ii. సమాజంలోని రైతులు, దళితులు, వెనకబడిన కులాలు, ప్రాంతాల వంటి వర్గ ప్రయోజనాలను కాపాడ వలసిన అవసరం ఏర్పడింది.పేద ప్రజలు, నిరుద్యోగులు, వికలాంగులు, వృద్ధులు, స్త్రీలు, పిల్లలు మొదలగు వారి సంక్షేమం కోసం అనేక ఆకర్షణీయ పథకాలను రాజకీయ పార్టీలు ప్రకటించాయి. అవి:

రెండు రూపాయలకే కిలోబియ్యం

రైతులకు ఉచిత విద్యుత్

రైతుల రుణమాఫీ పథకం

విద్యార్థులకు ఫీజు రియంబర్‌సమెంట్, స్కాలర్‌షిప్‌లు

అంగన్‌వాడీల ద్వారా స్త్రీలకు, బాలలకు పౌష్టికాహారం

పాఠశాల విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు మధ్యాహ్న భోజన పథకం.

మత, కుల పరమైన వర్గాలను ఆకర్షించడానికి కూడా పార్టీలు ప్రయత్నాలు చే స్తున్నాయి.

ఉదా:- ముస్లింలకు రిజర్వేషన్ సౌకర్యాలు

**4. భారతీయ పరిపాలనా విధానంలో అందరినీ కలుపుకునే స్వభావం బలహీన పడటానికి కారణమైన పరిణామాలు ఏమిటి? వివిధ ప్రజలను, రాజకీయ ఆకాంక్షలను కలుపుకొని వెళ్లగల సామర్థ్యం ఏ విధంగా దెబ్బతింటోంది?**

భారతీయ పరిపాలనా విధానంలో అందరినీ కలుపుకునే స్వభావం బలహీన పడటానికి ఈ కింది పరిణామాలు కారణాలుగా చెప్పవచ్చు.

i. సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడడం.

ii. వేర్పాటు వాదం తలెత్తి ప్రాంతీయ ఆకాంక్షలు బలపడడం

iii. మతపరమైన అభిమానాలు, భాషాభిమానాలు పెరగడం

iv. పార్టీలలో సమర్థవంతమైన నాయకత్వం లోపించడం.

v. కులాల ఆధారంగా జన సమీకరణ జరగడం.

vi.కుల, మత, వర్గ ఆకాంక్షలతో అనేక ప్రజా ఉద్యమాలు చెలరేగడం.

వివిధ రాజకీయ ఆకాంక్షలను కలుపుకొని వెళ్లగల సామర్థ్యం ఏ విధంగా దెబ్బతింటుంది అనగా.....

i. ప్రాంతీయ ఆకాంక్షలను ప్రతిబింబించే ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించడం.

ii. ప్రాంతీయ ప్రయోజనాలు తప్ప జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం.

iii. ప్రాంత, కుల, మత, ప్రయోజనాలను రెచ్చ గొట్టి ఎక్కువ ఓట్లు సంపాదించాలని చూడడం.

**5. వివిధ ప్రాంతీయ ఆంకాక్షలు సాంస్కతిక, ఆర్థిక కోణాలను ఏ విధంగా ఉపయోగించుకుంటాయి?**

వివిధ ప్రాంతీయ ఆకాంక్షలు సాంస్కృతిక, ఆర్థిక కోణాలను కింది విధంగా ఉపయోగించుకుంటాయి.

i. వివిధ ప్రాంతాలలోని సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిస్తాయి. వాటికి అత్యంత ప్రాధాన్యం ఇస్తాయి.

ii. ప్రాంతీయ భాషాభిమానాన్ని కలిగి ఉండి భాషావృద్ధికి దోహదం చేస్తాయి.

iii. అసోంలో వ్యాపారం, ఇతర సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలు అస్సామేతరులు ఎక్కువగా పొందుతున్నారని, వాటిని తమకే చెందాలని అసోం ప్రజలు భావించారు. వారి డిమాండ్ల సాధన కోసం అఖిల అసోం విద్యార్థి సంఘం (ఏఏఎస్‌యూ) నాయకత్వంలో పోరాటం చేశారు. దీని నుంచి పుట్టిందే అసోం పరిషత్ (ఏజీపీ) అనే రాజకీయ పార్టీ.

iv. పంజాబ్‌లోని సిక్కులు తమ మత సంస్కృతిని కాపాడుకోవడానికి పోరాటం చేశారు. శిరోమణి అకాలీదళ్ (ఎస్‌ఏడీ) అనేది వీరి ప్రయోజనాలు కాపాడడానికి ఏర్పడిన పార్టీ.

**6.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి సగంలో ప్రణాళికాబద్ధ అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చారు. రెండో సగంలో సరళీకృత ఆర్థిక విధానానికి ప్రాధాన్యతనిచ్చారు. ఇవి రాజకీయ భావాలను ఎలా ప్రతిబింబించాయో చర్చించండి?**

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి సగంలో ప్రణాళికాబద్ధ అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చారు. రెండో సగంలో సరళీకృత ఆర్థిక విధానానికి ప్రాధాన్యతనిచ్చారు. ఈ విధానాలు రాజకీయ భావాలను ఎలా ప్రతిబింబించాయో కింది విధంగా చెప్పవచ్చు.

i. స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో మన ఆర్థిక వ్యవస్థ చాలా వెనకబడి ఉండేది.ఎటు చూసినా పేదరికం, నిరుద్యోగం, అసమానతలు ఉండేవి.ఈ స్థితి నుంచి అభివృద్ధి దిశగా పయనించాలంటే కఠినమైన విధానాలను అనుసరించాల్సిన అవసరం ఏర్పడింది.

ii. రష్యా అనుసరించిన పంచవర్ష ప్రణాళికా విధానాన్ని మన దేశంలో కూడా ప్రవేశపెట్టారు.వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగం, మౌలిక అవసరాల రంగం అంచెలంచెలుగా ఎదగడానికి ప్రణాళికలు అమలు చేశారు.ఈ ప్రణాళికలు మంచి ఫలితాలనే ఇచ్చాయి.

iii. అయితే వీటివల్ల ప్రభుత్వ వ్యయం విపరీతంగా పెరిగిపోవడంతో రెండో సగంలో సరళీకృత ఆర్థిక విధానాన్ని అవలంబించారు. దీని ముఖ్య ఉద్దేశాలు...ప్రభుత్వ ఖర్చు తగ్గించుకోవడం- దీనికి ఉద్యోగుల సంఖ్య తగ్గించడం, రైతులకు ఇచ్చే సబ్సిడీలలో కోత, ప్రజాసేవలు, ఆరోగ్యం రంగాల్లో ఖర్చు తగ్గించడం.

Prepared by:
Rambabu Sunkari
SA(SS)
ZPHS, Garudabilli
Vizianagaram Dt

www.digitalsocialteacher.in